కేటీఆర్ రోడ్ షోతో ఉత్సాహం..

రోడ్ షోలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

చిక్కడపల్లి, మే 5 : ముషీరాబాద్ నియోజకవర్గం రాంనగర్ చౌరస్తాలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్‌షో విజయవంతం కావడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం పెరిగింది. సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేటీఆర్‌తో పాటు సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎన్నికల ఇన్‌చార్జి విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి,యువ నాయకుడు ముఠా జయసింహ, బీఆర్ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు, పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యర్తలు పాల్గొన్నారు.

నాయకులతో ఎమ్మెల్యే ముఠాగోపాల్, యువ నాయకుడు ముఠా జయసింహ

రోడ్ షో పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యర్తలు, ప్రజలు

రేపటి కేటీఆర్ రోడ్డు షోను విజయవంతం చేయండి

అంబర్‌పేట, మే 5 : బీఆర్ఎస్ పార్టీ సికింద్రాబాద్ లోక్‌సభ అభ్యర్థి టి.పద్మారావుకు మద్దతుగా ఈ నెల 7వ తేదీన అంబర్‌పేటలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్‌షో ఉందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. నియోజకవర్గానికి సంబంధించి పార్టీ ముఖ్య నాయకుల సమావేశం స్థానిక ధృవ ఎలైట్‌లో ఆదివారం నిర్వహించారు. దీనికి నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి దాసోజు శ్రావణ్, కార్పొరేటర్లు ఇ.విజయ్‌కుమార్‌గౌడ్, బి.పద్మావెంకట రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్, సిద్ధార్థ్ ముదిరాజ్, మేడి ప్రసాద్‌లతో పాటు పార్టీ ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేపు తిలక్‌నగర్ రైల్వే బ్రిడ్జి వద్ద సాయంత్రం ఈ రోడ్ షో ఉంటుందని చెప్పారు. కేటీఆర్ రోడ్ షోను విజయవంతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని చెప్పారు.

పట్టుదలతో కృషి చేస్తే సివిల్స్‌లో మంచి ర్యాంకు

చిక్కడపల్లి,మే 5 : పట్టుదలతో కృషి చేస్తే సివిల్స్‌లో మంచి ర్యాంకు సాధించవచ్చునని ఆల్ ఇండియా ర్యాంకర్స్ నవనీత్ ఆనంద్, హర్షిత్ శ్రీవాస్తవ సివిల్స్ అభ్యర్థులకు సూచించారు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని విజన్ ఐఏఎస్ ఆధ్వర్యంలో సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థుల కోసం ఆదివారం యూపీఎస్‌సీ ప్రిపరేషన్ సెమినార్, టాపర్స్ టాక్‌ను నిర్వహించారు. 499 ర్యాంక్ సాధించిన నవనీత్ ఆనంద్, 521 ర్యాంక్ సాధించిన హర్షిత్ శ్రీవాస్తవ హాజరై సివిల్స్ అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. విజన్ ఐఏఎస్ సౌత్ రీజియన్ బ్రాంచ్ హెడ్ కృష్ణసింగ్ ర్యాంకర్లును సన్మానించారు.

సికింద్రాబాద్‌లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

మల్లేపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ సికింద్రాబాద్ అభ్యర్థి పద్మారావుగౌడ్

మెహిదీపట్నం, మే 5 : లోక్‌సభ ఎన్నికలలో సికింద్రాబాద్ లోక్‌సభను బీఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీలతో గెలుస్తుందని పార్టీ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం నాంపల్లి నియోజకవర్గం మల్లేపల్లి, రెడ్‌హిల్స్, ఆసిఫ్‌నగర్ ప్రాంతాలలో పద్మారావుగౌడ్, నియోజకవర్గం ఇన్‌చార్జి సీహెచ్. ఆనంద్‌కుమార్ గౌడ్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల కోసం అహర్నిశలు పనిచేసే తనను ప్రజలు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో నాయకులు ప్రదీప్ అగర్వాల్, సంజయ్, అబ్దుల్ కలీం, చెన్నబత్ని లక్ష్మీ నారాయణ, మెట్టు నట్‌రాజ్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ హవా మొదలైంది

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు మంగళ హారతులు పట్టి ఆహ్వానిస్తున్న మహిళలు

ప్రేంనగర్‌లో ఇంటింటికీ వెళ్లి పద్మారావుగౌడ్‌ను గెలిపించాలని కరపత్రాలు అందజేసి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్, కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్

కాచిగూడలో కారుగుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట/ కాచిగూడ, మే 5: నాలుగు నెలల కాంగ్రెస్ పాలనలో కక్షపూరిత వైఖరి, నిర్లక్ష్యం, అవగాహన రాహిత్యంతో తాము పడుతున్న ఇబ్బందులను, కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలే వివరిస్తున్నారని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ హవా మళ్లీ మొదలైందని పేర్కొన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా సికింద్రాబాద్ లోక్‌సభ అభ్యర్థి టి. పద్మారావుగౌడ్‌కు మద్దతుగా అంబర్‌పేట డివిజన్‌లో కార్పొరేటర్ ఇ.విజయ్‌కుమార్‌గౌడ్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పద్మారావుగౌడ్‌కి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మోసాలు నాలుగు నెలల్లోనే బయటపడ్డాయని అన్నారు. పార్లమెంటు ఎన్నికల ముసుగులో మరోమారు మోసం చేసేందుకు వస్తున్న కాంగ్రెస్ నాయకులకు ప్రజలే తగిన బుద్ధి చెప్పాలన్నారు. అంబర్‌పేట నియోజకవర్గం నుంచి పజ్జన్నకు భారీ మెజార్టీ సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ్ ముదిరాజ్, రామరావుయాదవ్, అతీఖ్, మహేశ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేయని కాంగ్రెస్‌కు బుద్ధిచెప్పాలి



తెలంగాణ తొలి సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌ల ఫొటో పట్టుకొని పాదయాత్ర చేస్తున్న బీఆర్ఎస్ హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు

- బీఆర్ఎస్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్

ఆబిడ్స్, మే 5: ప్రజలకు ఇచ్చిన మాటప్రకారం 5 నెలలు గడుస్తున్నా ఆరు గ్యారంటీలను అమలు చేయని కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గోషామహాల్ నియోజకవర్గం పరిధిలోని మంగళ్ హాట్ తదితర కాలనీలలో ఆదివారం ఆయన తెలంగాణ తొలి సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌ల ఫొటో పట్టుకొని పాదయాత్ర చేస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయకుండా ఓట్లకోసం మళ్లీ మోసం చేసేందుకు వస్తున్నారని వారి మాటలను ప్రజలు నమ్మవద్దని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధిని చూసి తనకు ఓటువేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పద్మారావుగౌడ్‌కు మద్దతుగా ఇంటింటా ప్రచారం

కవాడిగూడలో సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

కవాడిగూడ, మే 5: సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్‌కు మద్దతుగా కవాడిగూడ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆర్. రాజేశ్ ఆధ్వర్యంలో ఆదివారం డివిజన్‌లోని గుడాల బస్తీ, అంబేద్కర్ నగర్, భీమా మైదాన్, మోతీలాల్ నగర్‌లో ఇంటింటా కరపత్రాలను పంపిణీ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వల్లాల శ్యామ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎన్‌డీ సాయికృష్ణ, రవి యాదవ్ పాల్గొన్నారు.

పదేళ్లకు ముందు దేశంలో ఉగ్రవాదం

రోజూ పేపర్ల బ్యానర్లలో ఉండేవి మీట్‌ది ప్రెస్‌లో కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి వెల్లడి

బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ది మీట్ ది ప్రెస్‌లో పాల్గొని మాట్లాడుతున్న కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి

రవీంద్రభారతి, మే 5: పదేళ్లకు ముందు దేశంలో ఉగ్రవాదం, టెర్రరీజం, ఆర్థిక సంక్షోభం, అవినీతి కుంభకోణాలు రోజూ పేపర్ల బ్యానర్లుగా ఉండేవని, రూ.12లక్షల కోట్ల కుంభకోణాలు జరిగాయని సుప్రీం కోర్టు తీర్పు, కాగ్ రిపోర్టులే ఈ విషయాలు వెల్లడించాయని, దేశ భవిష్యత్, అభివృద్ధి, గౌరవం కోసం పని చేస్తున్నామని, ఈ ఎన్నికల్లో ప్రజలందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర మంత్రి, సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి జి.కిషన్ తెలిపారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన మీట్ దిప్రెస్ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. మహిళలు, యువకులు, రైతులు మధ్యతరగతి ప్రజలకు బీజేపీకి అండగా నిలుస్తున్నారని తెలిపారు. దేశానికి ఏయే పార్టీలు ఏంచేస్తున్నాయని విస్తృతంగా చర్చ జరగాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అవినీతిపై ప్రజలు విసిగి పోయారన్నారు. కాంగ్రెస్ పార్టీ అవినీతి, బంధుప్రీతిని మేం ఈ పదేళ్లలో కాంగ్రెస్ పార్టీకి దేశానికి చేసిన నష్టాన్ని సరిదిద్ది దేశ ఆర్థిక వ్యవస్థను 11 స్థానం నుంచి 5 స్థానానికి తెచ్చామని చెప్పారు. కరోనా వ్యాక్సిన్‌ను దేశంలో 130 కోట్ల మందికి ఇచ్చి ఆసియా ఖండంలోని పేద దేశాలకు ఉచితంగా కరోనా టీకాలు పంచిన ఘనత నరేంద్రమోదీదేనన్నారు. ప్రజలు మీ అమూల్యమైన ఓటు ను స్వచ్ఛందంగా వచ్చి సద్వినియోగం చేసుకొని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. టీయూడబ్ల్యుజే ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ, సీనియర్ పాత్రికేయుడు ఆర్.రవికాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

శశిరాజ్‌కు డాక్టరేట్

చిక్కడపల్లి, మే 5: ప్రముఖ సంఘ సేవకుడు ఎం.ఆర్. శశిరాజ్ ఇంటర్నేషనల్ పీఎస్ యూనివర్సిటీ అమెరికా ఆధ్వర్యంలో ఆయన సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం బందు సొసైటీ అధ్యక్షుడు పల్లేల వీరాస్వామి ఆధ్వర్యంలో ప్రధనా కార్యదర్శి ఎం.ఆర్. శశిరాజ్ అభినందనలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

కుల నిర్మూలన పుస్తకావిష్కరణ

రవీంద్రభారతి,మే5 : బుద్ధిష్టు సొసైటీ ఆఫ్ ఇండియా తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత వక్త డి.చంద్రశేఖర్ వర్ధంతి సభ రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రచించిన కులనిర్మూలన పుస్తకాన్ని వక్తలుగా రిటైర్డ్ ఐపీఎస్ అధికారి చెన్నూరు ఆంజనేయరెడ్డి, డా.శివనాగిరెడ్డి, జి. పరంధాములు, పీఎస్ఎన్ మూర్తి రిటైర్డ్ (ఐఆర్ఎస్), డా.శాంతయ్య తదితరులు విచ్చేసి డా.చంద్రశేఖర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చంద్రశేఖర్ రచించిన కులనిర్మూలన పుస్తకాన్ని ఆవిష్కరించారు. అదే విధంగా చంద్రశేఖర్ పేరు మీద బుద్ధభూమి ప్రత్యేక సంచకను వారి కుమారుడు, కుమార్తెలు ఆవిష్కరించారు. బీఎస్ఐ కమిటీ సభ్యులు నూకల నర్సింహ, సంజీవరెడ్డి, వరల నేకుమార్, నల్లబాబు, యాదగిరి రావు, తాడి సురేశ్ పాల్గొన్నారు.

ఘనంగా గాలా ఫెస్ట్-2024

డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

చిక్కడపల్లి,మే 5 : బాగ్‌లింగంపల్లి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాలలో ఆదివారం 'గాలా ఫెస్ట్-2024'వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాటలు డ్యాన్సులుతో అదరగొట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంబేద్కర్ కళాశాలల డైరెక్టర్ డాక్టర్ రిషికాంత్ హాజరై మాట్లాడారు. గాల ఫెస్ట్‌లో విద్యార్థులు డ్యాన్స్ ప్రదర్శిన అందరిని ఆకట్టుకుంది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మట్ట శేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మున్నూరుకాపుల ఆత్మీయ సమ్మేళనం

కాచిగూడ,మే 5: మున్నూరుకాపు మహాసభ అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఆదివారం మున్నూరుకాపు మ్యాడం అంజయ్య హాల్లో మున్నూరుకాపుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సికింద్రాబాద్ అభ్యర్థి దానం నాగేందర్, మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనమంత్‌రావు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీచేస్తున్న మున్నూరుకాపు అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాన కార్యదర్శి మంగళరపు లక్ష్మణ్, తోట రఘునాథ్‌రావు, జితేందర్, హన్మంత్‌రావు, కె వినోద్‌కుమార్, కె.సుభాష్, అనిల్‌కుమార్, మాణిక్‌ప్రభు, ఐలీ శ్రీనివాస్, ప్యాట రవీందర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి మహమూద్ అలీని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

సుల్తాన్‌బజార్, మే 5 : కార్వాన్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు యాద శ్రీనివాస్ గుప్తా ఆదివారం జియాగూడ డివిజన్ అధ్యక్షుడు నరహరి చారితో కలిసి మాజీ మంత్రి మహమూద్ అలీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సికింద్రాబాద్ పార్లమెంట్ ఎన్నికలలో నాంపల్లి నియోజకవర్గంలోని డివిజన్ పర్యవేక్షకులుగా తనను నియ మించినందుకు ఆయన మహమూద్ అలీకి శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు కేసర్, సుందర్, మహమ్మద్ ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

5 నెలలు గడుస్తున్నా గ్యారెంటీలు అమలు చేయలేదు

చిక్కడపల్లి,మే 5 : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఐదు నెలు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేకుండా మోసం చేసిందిని రాజ్యాసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. ఆదివారం గాంధీనగర్ డివిజన్‌లోని పలు బస్తీల్లో స్థాని కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్‌తో కలిసి బీజేపీ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి కిషన్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కరెంట్ కోతలు, మంచి నీటి సమస్యలుతో తీవ్రంగా ఇబ్బందులుపడుతున్నా అన్నారు. అభ్యర్థి కిషన్‌రెడ్డికి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పూస రాజు, ఎ.వినయ్‌కుమార్, రత్నసాయిచంద్, సురేందర్, విజయలక్ష్మి, సంధ్యారాణి, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

గౌడ కులస్తుల హక్కుల సాధన కోసం కృషి చేయాలి

కవాడిగూడ, మే 5 : గౌడ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకోవడంతో పాటు వారి హక్కుల సాధన కోసం కృషి చేయాలని కవాడిగూడ గౌడ సంఘం అధ్యక్షుడు సానెం హరీశ్‌గౌడ్, చీఫ్ ప్రమోటర్ దూడల శంకర్‌గౌడ్ గౌడ్ కులస్తులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం కవాడిగూడ డివిజన్‌లో గౌడ సంఘం సభ్యులు నవీన్ కుమార్‌గౌడ్, కృష్ణగౌడ్, జహంగీర్ గౌడ్, ఉదయ్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన కార్యాలయాన్ని వారు హాజరై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జి. అంజయ్య గౌడ్, ప్రతాప్ గౌడ్, చంద్రయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

లంగర్‌హౌస్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం

కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ డివిజన్‌లో ఆదివారం హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సమీర్ వలీఉల్లా తరపున పార్టీ ఏ, బీ, బ్లాక్‌ల అధ్యక్షులు కూరాకుల కృష్ణ, కె. చంటిబాబు నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. – మెహిదీపట్నం, మే 5

ఓబీసీలు రాజకీయంగా ఎదగాలి

కార్వాన్, మే 5. బీజేపీ ఓబీసీ సామాజిక సమ్మేళనం హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం గోల్కొండ జిల్లా కార్వాన్‌లో ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, మాజీ ఎంపీసీ కమిషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ పాల్గొని మోదీ ప్రభుత్వం ఓబీసీలకు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఉమారాణి, ఓబీసీ జిల్లా కో-ఆర్డినేటర్ పూసరాజు, మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంజయ్‌ఘనాతే, మోకాళ్ల, ప్యారసాని వెంకటేశ్, ద్విజేర్‌సింగ్, రవీందర్ సింగ్, లాల్‌సింగ్, గోవర్ధన్, కట్టా నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

గంగపుత్రుల సమస్యల పరిష్కారానికి కృషి

గంగపుత్రుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ గవర్నర్ తమిళిసై, మాధవీలత

కార్వాన్, మే 5 : భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్ ఎంపీ అభ్యర్థి కొంపెల్లి మాధవీలతకు మద్దతుగా తెలంగాణ గంగపుత్రులు ఆదివారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పాల్గొన్నారు. గంగపుత్రుల సమస్యలను తీరుస్తామని వారు హామీ ఇచ్చారు. గంగపుత్ర రాష్ట్ర అధ్యక్షుడు గడప శ్రీహరి, ప్రధాన కార్యదర్శి వేణుబాబు, గుడబోయిన శివరత్నం, కట్ట నర్సింగరావు, కార్వాన్ డివిజన్ అధ్యక్షులు దుర్తుల శ్రీనివాస్, బీజేవైం అధ్యక్షులు మామిడి శివ, చంద్రకాంత్, భరత్‌కుమార్, శివకుమార్, గుర్రం సత్యనారాయణ, కుడుముల రాకేశ్, రాజ్యలక్ష్మి, స్వాతి, రేఖ, వరలక్ష్మి పాల్గొన్నారు.

గోల్కొండలో కార్వాన్ ఎమ్మెల్యే ప్రచారం

కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ డివిజన్ గోల్కొండలోని పలు ప్రాంతాల్లో ఆదివారం కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. లంగర్‌హౌస్ డివిజన్‌లోని బాపూనగర్, హాశంనగర్, గోల్కొండలోని సాత్ గల్లీ, పోస్టాఫీస్, బడాబజార్, ఛోటాబజార్, సాలెనగర్ కంచ, ధాన్ కోట తదితర ప్రాంతాలలో ప్రచారం నిర్వహించి ఎంపీ అభ్యర్థిఅసదుద్దీన్ ఒవైసీకి ఓటు వేయాలని కోరారు. – మెహిదీపట్నం

నకిలీ వీడియోలతో అసత్య ప్రచారం చేస్తున్న రేవంత్‌రెడ్డిని తక్షణమే అరెస్టు చేయాలి

- ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ దేశంలో అల్లర్లు సృష్టించేందుకు కుట్ర
- దళిత మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీశ్వ ఓం ప్రకాశ్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న దళిత మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీశ్వ ఓం ప్రకాశ్

రవీంద్రభారతి,మే 5 : బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు, రాజ్యాంగాన్ని రద్దు చేస్తుందంటూ నకిలీ వీడియోలతో అతస్య ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దేశ ప్రజలకు తక్షణమే క్షమాపణ చెప్పాలని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీశ్వ ఓంప్రకాశ్ డిమాండ్ చేశారు. 1947 స్వాతంత్రం అనంతరం దేశానికి ప్రధాన మంత్రిగా ఎన్నికైనా జవహర్‌లాల్ నెహ్రూ దేశంలోని అన్ని రాష్ట్రాలు రిజర్వేషన్లను వ్యతిరేకించాలంటూ ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఉత్తరాలు రాసిన విషయాన్ని రేవంత్‌రెడ్డి తెలుసుకోవాలన్నారు. దేశ పార్లమెంట్‌లో అంబేద్కర్‌ను అడుగుపెట్టనివ్వకుండా అంబేద్కర్‌ను ఓడించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది కాదా? అని ఆయన ప్రశ్నించారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో దళిత మోర్చా రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హోంమంత్రి అమిత్‌షా ఎన్నికల సభలో మతం పేరిట ముస్లింలకు రిజర్వేషన్లు రాజ్యాంగ వ్యతిరేకమని, ముస్లింల రిజర్వేషన్ల వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం జరుగుతుందని , ముస్లింల రిజర్వేషన్లు తొలగించి ఎస్సీ, ఎస్టీ,బీసీలకు ఇస్తామని అమిత్‌షా తెలిపితే, ఈ మాటలను వక్రికరించి నికిలీ వీడియోలతో అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో ఓబీసీల రిజర్వేషన్లకు గండికొడుతూ, ముస్లింలకు కట్టబెట్టడం అన్యామా? కాదా? అని ప్రశ్నించారు. ఇందిరాగాంధీ హయాంలో 356 అర్టికల్‌ని అడ్డుపెట్టుకొని 1977లో ఎమర్జెన్సీ విధించి రాష్ట్రాల సీఎంలను మార్చడం, 1982లో ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని కూలదోయడం లాంటి విద్రోహ చర్యలకు పాల్పడింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని రేవంత్‌రెడ్డి తెలుసుకోవాలని అన్నారు. గాంధీ కుటుంబ అవసరాలకు 100 సార్లు రాజ్యాంగ సవరణలు చేసిన విషయం రేవంత్‌రెడ్డికి గుర్తులేదా? అని ప్రశ్నించారు. ఫేక్ వీడియోలతో ప్రజలను రెచ్చగొట్టి అధికారంలోకి రావాలని చూస్తున్న కాంగ్రెస్‌కు ప్రజలు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గన్ ఫౌండ్రీ కార్పొరేటర్ డాక్టర్ సురేఖ, గొల్కొండ జిల్లా ఎస్సీ మోర్చా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రాజేందర్, నిర్మల్‌రాజ్, రాకేశ్, అరవింద్, మహేందర్, అనిల్, శేఖర్, రాకేశ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.